తన భార్యకి
ఇదివరకే
పెళ్లయిందని
తెలిసినప్పుడు
ఆ భర్త ఏంచేశాడు?

# సెకెండ్ హేండ్


కళ్లపూడి
విజయలక్ష్మి
కథ

భాస్కర్ మొహమంతా పాడయింది. వర్క్ మీద కాన్సన్‌ట్రేషన్ పోయింది. తలంతా దిమ్ముగా వుంది. మాటిమాటికి ఆ ఫోటో కళ్లముందు కదులుతోంది. ఆ రూపం గుర్తు రాగానే వంట్లో రక్తం సలసలా మరుగుతున్న ఫీలింగ్... నరాలు చిట్లిపోతున్న బాధ... గుండెల్లోకి త్రుప్పు పట్టిన మొండికత్తి దిగబడిన వ్యథ. మనసంతా బ్లాంక్‌గా అయిపోయింది. అశాంతిగా... అనీజీగా సీట్‌లో కదులుతున్నాడు.

ఈ విషయం నలుగురికి తెలిస్తే ఎంత అవమానం... ఈ ఒక్క ప్రూఫ్ చాలు తన పరువు బజార్న పడడానికి... తన జీవితం నవ్వులపాలుకావడానికి. అబ్బా! రెండుగా విచ్చిపోతున్నట్టున్న తలని రెండు అరచేతుల మధ్య వుంచి బలంగా నొక్కుకున్నాడు. ఆ టెన్షన్ భరించలేక లీవ్‌పెట్టి... విసురుగా స్కూటర్ స్టార్ట్ చేశాడు.

భాస్కర్ పెళ్లయి మూడు నెల్లుకూడా నిండలేదు. భార్య రేవతి అందాల చందమామ... విద్యావతి... ఎదుటివ్యక్తిని అర్థం చేసుకుని మనసెరిగి ప్రవర్తించే సహృదయు రాలు. ఆమె సాహచర్యంలో... లాలనలో రోజులు క్షణాల్లా దొర్లిపోతున్నాయి. ఆమెం టే అతనికి పంచప్రాణాలు... ఆమెకి భర్తే సర్వస్వం. అనుక్షణం ప్రణయాలు చిలికించే స్వీట్‌హోంలో అపశ్రుతి వినిపించింది.

ఆరోజు వచ్చిన రిజిస్టర్ పోస్ట్‌లో నూతన వధూవరుల పెళ్లి ఫోటో వుంది. ఆ ఫోటో అతని మనశ్శాంతిని హరించడానికి కారణం ? వధువు సాక్షాత్తు అతని ముద్దుల భార్య రేవతి కావడం. మెళ్లో మల్లెపూదండలు...



నుదుట బాసికంతో మనుసిగ్గు దొంతర్ల మధ్య వరునివేపు కాంక్షవిండిన చూపులతో క్రీగంట చూస్తోంది. గులాబిరేకుల్లాంటి పెదవులమీద తృప్తితో కూడిన చిరునవ్వు అలవోకగా మెరుస్తోంది.

ముగ్ధమనోహరంగా వున్న ఆమె అందానికి ముగ్ధుడై కొద్ది క్షణాలు ఆమెకేసి తదేకంగా చూశాడు. వాస్తవంలోకి రాగానే ఆవేశం

వెల్లువలా పొంగింది. ఎంత మోసం! పెద్ద పతివ్రతలా పెద్ద పోజ్... నంగనాచిలా అమాయకంగా ఎంత అద్భుతంగా నటిస్తోంది. తన ముందు.

సెకండ్‌హాండ్ వస్తువులంటే చిన్నప్పటి నుంచి ఇష్టం వుండేదికాదు. కనీసం అన్నయ్య చదువుకున్న పుస్తకాలుకూడా తను వాడుకోవడానికి ఇష్టపడేవాడుకాదు. అలాంటి తనకి సెకండ్‌హాండ్ భార్య. ఎవడో కతికి పారేసిన ఎంగిలి విస్తరాకును పదిలంగా తెచ్చుకుని అదే పంచభక్ష్యపరమాన్నంగా భావిస్తున్న తనెంత మూర్ఖుడు! అతని హృదయం భగ్గున మండుతోంది.

ఆ పెళ్లికొడుకుని చూస్తోంటే. ఎక్కడో చూసిన మొహంలా వుంది. ఆ పెదవులమీద చిరునవ్వుతో చూస్తోంటే బాగా పరిచయం వున్న నవ్వులా అనిపిస్తోంది. ఆ గడ్డంలో చిన్న నొక్కు అతని అందాన్ని పెంచింది. అతన్ని ఎక్కడ చూసి వుంటాము... తనకి పరిచయం వున్న మొహాలన్నింటిని గుర్తు తెచ్చుకున్నాడు. కానీ... ఆ వ్యక్తి మాత్రం ఎంతకీ గుర్తురాలేదు...

ఆ ఆలోచనలతోనే అన్యమనస్కంగా ఇల్లు చేరుకున్నాడు.

ఆ సమయంలో వచ్చిన భర్తని ఆశ్చర్యంగా చూసి చిరునవ్వుతో అడిగింది రేవతి...'' ఏదైనా అర్జంట్ ఫైల్ మర్చిపోయారా?''

''నే చెప్పేది వింటే ఆశ్చర్యపోవడంకాదు. నీ గుండె ఆగిపోతుంది'' పళ్లు పటపటలాడించాడు. మొహం రౌద్రంగా మారింది.

''ఏమిటి?'' కోపంతో ఎదురుపెట్టిన భర్త ముఖాన్ని... ఎర్రజీరలు అలుముకుంటున్న కళ్లని భయంగా చూస్తోంది. అతను ఏం చెప్పబోతున్నాడో ఊహించడానికి ప్రయత్నించి విఫలమవుతూ అడిగింది.

పెళ్లయిన ఈ మూడు నెలల్లో భర్త ప్రేమని... అనురాగాన్ని తప్ప కోపమెరుగదు. మొదటిసారిగా అతని రూపాన్ని భయంగా చూసింది.

''నీ మొదటి భర్త ఏమయ్యాడు? వున్నాడా? చచ్చాడా?'' ఖంగుమంది కంఠం.

ఒక్కసారిగా ఆమె తల గిర్రున తిరిగినట్టయింది. అతనడిగిందేవిటో అర్థంకానట్టు అయోమయంగా చూసింది.

''ఏం అర్థంకాలేదా? ఎలా అర్థం అవుతుంది... నువ్వు ఓవర్ యాక్షన్‌లో మునిగిపోతే నే చెప్పేది ఎలా తలకెక్కుతుంది'' హేళనగా అని మళ్లీ అడిగాడు.

''నీ మొదటి భర్త ఏమయ్యాడు? నాకు జవాబు కావాలి?''

''మొదటిభర్తేవిటి? మీరే నా భర్త... నా సర్వస్వం' విస్మయంగా అతన్ని చూస్తూ అంది.

అర్థంపర్థంలేని అతని ప్రశ్నకి దుఃఖం ఆమె గొంతులో సుళ్లు తిరుగుతోంది.... భయంతో శరీరం సన్నగా కంపించడం మొదలెట్టింది. వర్షించడానికి సిద్ధంగా వున్న మేఘాల్లా కళ్లు నిండుగా నీరు చేరుకుంది.

అహహహ... ఎంత బాగా నటిస్తున్నావు ? నీవు నటివైనట్టయితే తప్పకుండా జాతీయ అవార్డు అందుకునేదానివి... విషయాన్ని అట్టే నాన్చడం నాకిష్టం వుండదు'' ఇదుగో

పెళ్లి ఫోటో చూడు... కట్టుకున్నవాడిని కులుకుతూ... ఆబగా ఎలా చూస్తున్నావో కళ్లారా చూసుకో'' జేబులోంచి ఫోటో తీసి ఆమె ముఖంమీదికి కోపంగా విసిరికొట్టి బెడ్‌మీద అడ్డంగా వాలి కణతలని వేళ్లతో నొక్కుకుంటున్నాడు.

తన ఛాతీకి తగిలి నేలమీద పడిన ఆ ఫోటోని తీయడానికి వొంగిన ఆమె దాన్ని తాకడానికి కొన్ని క్షణాలు సంశయించింది. భయపడింది. తనకు తెలిసీ ఏ తప్పు చేయలేదు. అయినా భర్త ప్రవర్తన ఆమెలో భయాన్ని... అనుమానాన్ని కలిగిస్తున్నాయి. ఆ ఫోటోలో ఏముందో చూడాలన్నా కుతూహలం కొద్దీ వణుకుతున్న చేతులతో దాన్ని అందుకుంది. మెల్లిగా కళ్లముందుకి తెచ్చింది అంతే...

అప్పటివరకు ఆమె మనసులో వున్న టెన్షన్... ముఖంలో తారాడుతున్న బాధావీచికలు చిత్రంగా మటుమాయమయ్యాయి. పెదవులమీద సన్నని చిరునవ్వు చోటుచేసుకుంది. గుండెల్లో సుళ్లుతిరుగుతున్న దుఃఖం ఆనందసాగరంగా మారింది. ఎత్తయిన ఆమె గుండెలు ఎగిసి పడేలా తుళ్లి తుళ్లి నవ్వింది.

కణతలు నొక్కుకోటం ఆపి టక్కున లేచి కూచుని ఆమెని వింతగా చూశాడు.

''ఇది చూసేనా మీరు ఇంత రాద్ధాంతం చేసింది'' కళ్లలోంచి చెక్కిళ్లమీదకి జారిన నీటిని కొంగుతో తుడుచుకుంటూ అంది.

''ఇదంతా ట్రాష్ అని బుకాయించడానికి ఏదన్నా మాస్టర్ ప్లాన్ తయారుచేశావేంటి?'' అంతలా నవ్వుతున్నావ్''

''జరిగిన పెళ్లిని కాదని ఎలా బుకాయిస్తాను. పైగా మీరు సాక్ష్యంతో సహా వచ్చారాయే'' కూల్‌గా అంది.

''ముందు ఓవర్‌యాక్షన్ చేసేసి... సీన్ క్రియేట్ చేశావుగా! ఇప్పుడు రహస్యం బయట పడిందనా! పెద్ద నీతిమంతురాల్లా

## మూర్ఛపోతే

''ఏమండీ షాప్ ఓవర్‌గారూ!... మీవద్ద ఫస్ట్ ఎయిడ్ బాక్స్ వుందా? లేకపోతే వేరే షాప్ చూసుకుంటాం?...''

''అదేం తల్లీ ఇదేమన్నా మెడికల్ దుకాణమనుకున్నావా ఫస్ట్ ఎయిడ్ బాక్స్ వుండడానికి? అసలు దానికి మీ బేరానికి ఏమిటి లింక్?''

''మరేం లేదండీ... నేను చేసే బట్టల బిల్లును చూసి తట్టుకోలేక ఒకవేళ మావారు మూర్ఛపోతే ఫస్ట్ ఎయిడ్ బాక్స్ లేకపోతే చాలా కష్టమౌతుంది కదండీ?''

— ప్రియాసరస్వతి



నిజాన్ని సిన్సియర్‌గా వొప్పేసుకుంటున్నావ్ '' ఎకసెక్కెంగా అన్నాడు.

''అవును! చేసిన పాపం చెపితే పోతుంద ంటారుగా అందుకే చెప్పేశాను! అవునూ! ఇతన్ని మీరు మన పెళ్లిలో చూశారు! పైగా మీకు బాగా పరిచయంకూడా! పెళ్లిలో పనులు ఎంత చెలాకిగా... హుషారుగా చేశాడో'' మొహంనిండా సంతోషం నింపు కుని మెచ్చుకోలుగా అంది.

ఎందుకా సంతోషం? ఏవిటా ధైర్యం? ఇంత బరితెగించినతనమా? సెల్ఫ్ కాన్ఫిడెన్స్ తప్పయింది... క్షమించమని కాళ్లావేళ్లా పడి బతిమిలాడాల్సిందిపోయి పొగరుగా ... నిర్లక్ష్య ంగా ... నిర్లజ్జగా తలెగరేస్తూ మాట్లాడుతు ందా? నవ్వుతూ కులుకుతుందా? అతని మేల్ ఇగో దెబ్బతింది. ఇరిటేట్ అయిపో తూ...

''సిగ్గులేకపోతే సరి! మాజీ భర్త పనితనా న్ని తెగ మురిసిపోతూ చెప్పుకుంటున్నావా? నాకు పరిచయం చేశానంటున్నావు. నువ్వస లు మానాభిమానాలున్న ఆడదానివేనా?'' ఛీత్కారంగా చూస్తూ అన్నాడు.

''అబ్బ! అన్నీ అలానే వున్నాయి కాని ముందా కవర్ ఇలా ఇవ్వండి'' సీరియస్‌గా అడిగింది.

కవర్ తీసి ఆమెకిస్తూ ఏదో ఎత్తు వేస్తోంది అనుకున్నాడు. ఆమె ఎ్రడస్ చూపింది. అది టైపు చేసి వుంది. లోపల చూపింది. చిన్న స్లిప్ వుంది. అది బయటకు తీసి చూపింది. ''బావగారూ! ఏప్రిల్ ఫూల్'' క్రింద తన్మయి సంతకం వుంది. ఆ స్లిప్ అతని మీదకి విసిరి బెడ్‌మీద వాలిపోయింది.

ఆ స్లిప్ చదివాడు! తన్మయి రేవతి బెస్ట్ ఫ్రెండ్! చురుకైన కళ్లు, గడ్డంమీద చిన్న నొక్కు! అవును ఎస్. ఈ పెళ్లికొడుక్కికూ డా అదే నొక్కు అంటే? అంటే ఆ అబ్బాయి తన్మయా! నిజంగా తనెంత ఫూల్! ఫోటో ఒక్కటే చూసుకుని అభాం డాలు వేసి ఆమెని నిజంగా అనుమానించి అవమానించాడు. వరకట్నం గురించి కాలే జ్‌లో నాటిక వేశామని రేవతి చెప్పింది. తనే అంతగా పట్టించుకోలేదు. అల్లరిపిల్ల! ఎంత తుఫాన్ సృష్టించింది. తన్నెంత టెన్షన్‌కి గురిచేసింది. తన భార్య సెకండ్‌హేండని ఎంత మదనపడ్డాడు.

బెడ్‌కేసి చూశాడు. రేవతి బోర్లా పడుకుని వుంది. నెమ్మదిగా వెళ్లి మంచంమీ ద కూచున్నాడు. ''ఐయామ్ వెరీసారీ రేవతీ! నేను చాలా తొందరపడ్డాను'' ఆమెమీద చేయేస్తూ అన్నాడు క్షమించమని.

''మీ మగాళ్లకి బాగా అలవాటు అందితే జుట్టు! అందకపోతే కాళ్లు! ఏం చేసినా మీకు చెల్లుతుంది'' కోపంగా అంది.

''అంటే కాళ్ల దగ్గరుండే ప్రాపీడవ్వమ ంటావా? ఆల్‌రైట్ శ్రీకృష్ణుడంతటివాడి కే తప్పలేదు! అయినా ఈ రూట్ స్వర్గానికి దగ్గరేమో!'' ఆమె అరికాళ్లలో చక్కిలిగింత లు పెడుతూ అన్నాడు అల్లరిగా!

రేవతి చటుక్కున కాళ్లు పైకి లాక్కుని కిలకిలా నవ్వింది. హమ్మయ్య! రేవతి నవ్విం ది! కోపం పోయినట్టే! ఏప్రిల్ ఫస్ట్‌ని కసిగా తిట్టుకుంటూ తేలిగ్గానిట్టూర్చాడు భాస్కర్.